# డల్లాస్‌లో దేవదేవునికి అన్నమయ్య పద కీర్తనల నివేదన







డల్లాస్: తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) అన్నమయ్య పద సంకీర్తనా సంగీత నివేదన కార్యక్రమాన్ని ఆగస్టు 28న ఘనంగా నిర్వహించింది. పద్మశ్రీ శోభారాజు అన్నమయ్య పద సంకీర్తనలను ఆలపించారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (టెంటెక్స్) సహాయ కర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమానికి ప్రవాసుల నుంచి విశేష స్పందన వచ్చింది. రాంకీ చేబ్రోలు ప్రముఖులను సభావేదికపైకి ఆహ్వానించారు. వివిధ దేశాల్లో 6000 వేదికలపై అన్నమయ్య సంకీర్తలను వినిపించిన శోభారాజును తానా ఎగ్జిక్యూటివ్ టీం ప్రసాద్ తోటకూర, రాం ఎలమంచిలి, టాంటెక్స్ ప్రెసిడెంట్ చంద్ర కన్నెగంటిలు జ్ఞాపికతో సత్కరించారు. వీరపనేని గోబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజేష్, జ్యోతి వీరపనేనిలు' శ్రీ విష్ణు సహస్ర స్తోత్రం' పుస్తకం, సీడీలను సభికులకు అందజేశారు. అనంతరం సిటీ ఆఫ్ రిచర్డ్‌సన్ కౌన్సిల్ సభ్యులు ఆమిర్ ఒమర్‌ను కూడా జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమం విజయవంతమవడానికి సహకరించిన వారందరికీ తానా, టాంటెక్స్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.